VICTORY

విక్టరీ

# జాతక సుధాసారమ్





"జ్యోతిషాచార్య"

డా॥ పండిట్ **మల్లాది మణి** Ph.D

# జాతక సుధాసారమ్

✍

"జ్యోతిషాచార్య"

డా॥ పండిట్ మల్లాది మణి, Ph.D.

అధ్యక్షుడు : భారతీయ దైవశాస్త్ర పరిషత్తు

**విక్టరీ పబ్లిషర్స్**

# 30-17-18, వారణాశివారి వీధి, సీతారాంపురం,

విజయవాడ- 2. ఫోన్: 0866 - 2444156.

# జాతక సుధా సారమ్

"జ్యోతిషాచార్య"
**డా॥ పండిట్ మల్లాది మణి,** Ph.D.
1-1-730, గాంధీనగర్,
హైదరాబాద్ - 500 080.
**ఫోన్ : 040-65151424,**
**040-27608435**
Email:Pandit.malladimani@gmail.com
www.iidsindia.co.com

1st Edition : May 2009
2nd Revised Edition : Sep 2013

Price : Rs. **80-00**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం,విజయవాడ-520002.
✆ **0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
✆ **(0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మీ నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలిఅడ్డ,హైదరాబాదు- 500027.
✆ **(040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం.ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 31712393082 సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# అంకితం



హస్త సాముద్రిక శాస్త్రంలో ఉద్దండులు జ్యోతిష శాస్త్ర పరిజ్ఞాన పరిశోధకులు, విశ్వ విశ్వాంతర విఖ్యాతిగాంచిన వారు, కనకాభిషేక, గజారోహణ సన్మానితులు "జ్యోతిష బ్రహ్మ", "జ్యోతిష సామ్రాట్" బిరుదాంకితులు, వాక్సుద్ధి గల సనాతన వైదిక బ్రాహ్మణ శ్రేష్టులు, పుణ్య పురుషులు అయిన కీర్తిశేషులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు, విజయవాడ వాస్తవ్యులు పండితశ్రీ, మల్లాది దక్షిణామూర్తి గారికి నేను ప్రథమ పుత్రునిగా జన్మించడం, ఆయన ఆశీర్వాద దీవెనలతో నాకు శాస్త్ర పరిజ్ఞానం కలగడం మరియు శాస్త్రరీత్యా నా వాక్కు ఫలించడం, నా పూర్వజన్మ పుణ్యఫలంగా భావిస్తూ ఆయన పాదపద్మాలకు నా ఈ చిన్ని పుస్తకం భక్తిశ్రద్ధలతో అంకితం చేస్తున్నాను.

"జ్యోతిష్యాచార్య"

**డా॥ పండిట్ మల్లాది మణి** *Ph.D*

# ప్రకాశకుల మనవి

శ్రీ మల్లాది మణిగారి ఈ జాతక సుధాసారం మేము మా మూడవ పుస్తకంగా ప్రచురిస్తున్నాము. మేము ఇదివరలో ప్రచురించిన వారి రచనలు “కళ్యాణ జాతక విశ్లేషణ” మరియు “జాతక యోగ ప్రాశస్త్యం” బహు జనాదరణ పొందటం వల్ల వారి ఇతర రచనలు కూడా ప్రచురించమని మమ్మల్ని ఉత్సాహపరుస్తున్న పాఠకదేవుళ్లకు మా కృతజ్ఞతలు. పాఠక మహాశయుల అభీష్టానుసారం ఈ పుస్తకం మీ ముందు ఉంచుతున్నాము. ముఖ్య విషయమేమిటంటే పుస్తకము చిన్నది. ధర కూడా చిన్నదే. కాని శాస్త్రరీత్యా విలువ చాలా ఎక్కువ. మీకు ఎంతో శాస్త్ర పరిజ్ఞానం ఈ పుస్తకం చదవడంతో కలుగుతుందని మా దృఢ విశ్వాసం.

మేము అడిగిన వెంటనే అత్యంత సరళ భాషలో వ్రాసి ఇచ్చిన శ్రీ రచయిత గారికి జ్యోతిష శాస్త్ర ప్రచారములో మేము సలిపే ఈ కృషిని మీరు ఎంతవరకు అభినందిస్తారో, ఎంతవరకు ఆదరిస్తారో, మరి మరిన్ని రచనలు మీకు సమర్పించేందుకు మమ్మల్ని ఎంతగా ప్రోత్సహిస్తారో అనే విషయం మాకు మీ విమర్శల ద్వారా తెలుపగలరు.

మీ సహాయ సహకారాలు మాకు ఉంటే మేము క్రొత్త రచనలు మీ ముందుంచుటలో సర్వదా శ్రమిస్తూనే యుంటాము.

**- పబ్లిషర్స్**

# ముందుమాట

జ్యో తిష శాస్త్రమనేది ఒక దైవశాస్త్రమని మన హిందూమతం స్పష్టంగా చెప్తోంది. మానవ లలాట లిఖితమైన బ్రహ్మదేవుని స్థిర ప్రజ్ఞ, దైవ భాషలోని పాటవాన్ని మానవ జీవిత సరళిని నిర్దేశిస్తూ, తనదైన రీతిలో బ్రహ్మ మానవ నుదుటి మీద లిఖిస్తే, దాన్ని మానవభాషలోకి అనువదించి యధాతథంగా కాకపోయినా కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకునేందుకు, అంతరిక్షంలోని గ్రహాలు తమ కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉంటే వాటి వేగ, దూరాలను గుణించి ఆ ఫలితాలను చక్రరూపములో లిఖించి, ఆయా మానవుల జీవిత అంశాలను నిశితంగా విశ్లేషించి, వాస్తవ ఫలితాలు ఆశ్చర్య రీతిలో చెప్పగలిగే ఒక మహాశాస్త్రమే జ్యోతిష శాస్త్రము. ఈ శాస్త్రాన్ని తాత్కాలిక పాశ్చాత్య పోకడల ఆకర్షణ, మరియు భ్రమల్లో మునిగి కొందరు విద్యావంతులు కూడా ఇదొక ఛాందపు శాస్త్రంగా కొట్టిపారేయడమే కాక, ఒక్కొక్కప్పుడు శాస్త్ర దూషణ చేయడం కూడా జరుగుతోంది. దీనికి కారణం వారి శాస్త్ర జ్ఞాన శూన్యమే కాని మఱొకటి కాదు. ఎందుకంటే, శాస్త్ర విజ్ఞానం అసలేమీ లేకుండా, అందులోని లోతుపాతులేమీ తెలియకుండా ఏ శాస్త్రాన్నైనా ఎవరుగాని నిందించడం సజ్జన లక్షణంకాదు. ఎవరైనా తాను చదవని శాస్త్రాన్ని గాని లేక అవగాహన లేకుండా కించపరచి మాట్లాడడం లేక మూర్ఖంగా పసలేని విమర్శలు చేయడం ఎప్పుడూ సమర్థనీయం కాదు. అందువల్ల జ్యోతిష శాస్త్ర జ్ఞానం లేనివారు ఆ శాస్త్రాన్ని గాని లేక అది చదివిన శాస్త్రజ్ఞులను గాని చిన్న చూపు చూడటం అజ్ఞానమే అవుతుంది. ఈ శాస్త్రాన్ని పూర్తిగా అభ్యసించి అందులోని నిజానిజాలు గ్రహించి ప్రావీణ్యం మఱియు పాండిత్యం సంపాదించని మీదట ఈ శాస్త్రములోని లోపాలను గూర్చి విడమరిచి విమర్శిస్తే వారు చేసిన ఆ విమర్శకు ఒక విలువ ఉంటుంది. అంతేకాక పండిత, పామరులిద్దరూ హర్షిస్తారు. అంతేకాని అజ్ఞానంతోగాని, మూర్ఖంతోగాని పరిహసిస్తే, శాస్త్రానికిగాని, శాస్త్ర పండితులకు గాని ఏమీ అవమానం కాదు. ఎందుకంటే కువిమర్శలు చేసేవారి అజ్ఞానం మరియు వారి మూర్ఖవాదన రెండూ వారికి వారే బహిర్గతం చేసుకున్నట్లవుతుంది. కాబట్టి వితండ వాదనలు మాని శాస్త్రాన్ని తాము కూడా అభ్యసించి ఆ తర్వాత శాస్త్ర చర్యకు పూనుకోవడంలో ఉన్న ఔచిత్యం అహంకారంతో, లేక అజ్ఞానంతో

శాస్త్రాన్ని అపహాస్యం చేయడంలో ఉండదు. అలాంటి వాచాలత్వం వల్ల వారు ఆత్మవంచన చేసుకోవడమే కాక మహోజ్వలమైన ఈ దైవశాస్త్రాన్ని చదివి, రసానుభూతి పొంది మానవసేవ చేసే ఓ మంచి అవకాశాన్ని కూడ పోగొట్టుకున్నట్లవుతుంది. అంతరిక్షంలో గ్రహాలన్నిటికీ అధిపతియైన సూర్యుడు తన అయస్కాంత పరిధిలో తన చుట్టూ ఒక్కొక్క గ్రహాన్ని ఒక్కొక్క నిర్ణీత వేగంతో పరిభ్రమింపచేస్తూ తనలోని అయస్కాంత ఆకర్షణ శక్తి వల్ల భూమికి దగ్గరగా ఉన్న చంద్రునిలోని తత్త్వ మార్పులను అనుసరించి చంద్రుని కళలను విశ్లేషించిన ఖగోళ శాస్త్రానికి జీవగఱ్ఱ అయిన మహాశాస్త్రమిది. శాస్త్ర పరిజ్ఞానం లేకుండా చమత్కారపు సంభాషణతో మానవ బలహీనతలను జ్యోతిష్యం అనే పేరుతో సొమ్ము చేసుకునే కొందరు స్వార్థపరుల వలన కూడా శాస్త్ర ఉనికికే మచ్చ ఏర్పడుతోంది అనేది వాస్తవం. అందువల్ల ఎవ్వరూ శాస్త్ర దూషణ చేయక ఈ శాస్త్ర పుష్పంలోని మకరంద మాధుర్యాన్ని చవిచూడాలని నిజానిజాలను గ్రహించాలని దీనిలోని సారాంశం తెలిసికొని లోక కళ్యాణ నిమిత్తం ఈ శాస్త్రజ్ఞానాన్ని ఏమీ ఫలాపేక్ష లేకుండా అందరికీ చెప్పాలనేదే నా ఆకాంక్ష. నా ఈ పుస్తక రచన వల్ల పండిత పామరులకు కూడ అర్థమయ్యే రీతిలో మరొకసారి మరికొన్ని కొత్త విషయాలు మీకు అందించగలిగాననే తృప్తి నాకు ఉన్నా, ఈ పుస్తకం ఎంతవరకు ఉపయుక్తమనే భావన మీకు కలిగిందో, లేక నేను చేసిన ఈ ప్రయత్నం ఎంతవరకు సఫలీకృతమైందో పాఠకులు నాకు తెలియజేస్తే నా లోపాలను దిద్దుకొని వారి సూచనలను సలహాలను మలి ముద్రణలో పాటించగలను అని వినయపూర్వకంగా మనవి చేసుకుంటున్నాను.

**– రచయిత**

# ముఖచిత్రం మీద ఒక విశ్లేషణ




ఈ చక్రం ఉత్తర హిందూస్థానంలో ఎక్కువగా వాడుతారు. ఇది అపసవ్య చక్రం లగ్నస్థానం ఎప్పుడూ మారదు. ఎందుకు ఇలా వేస్తారంటే జాతక చక్ర పరిశీలనలో ఒక ముఖ్యమైన అంశం కేంద్రస్థానాలు. ఆ కేంద్రస్థానాలు ప్రస్ఫుటంగా జాతకం చూడగానే కనిపించేటందుకు ఇలా వేస్తారు. ఈ చక్రంలో 6-9-12-3 కేంద్ర స్థానాలుగా గుర్తించండి.

ఈ చక్రం దాదాపుగా దక్షిణ దేశంలో అందరూ వాడుతారు. ఇది సవ్యచక్రం. కాని ఆంధ్రలోని ఉభయగోదావరి జిల్లాలు మాత్రం ఈ చక్రం నమూనాను వాడరు. ఈ చక్రంలో రాశిస్థానాలు ఎప్పుడూ ఒకటిగానే స్థిరంగా ఉంటాయి కాని మార్పు ఉండదు. మేషం అంటే ఒకటో నెంబరు గడి. వృషభం అంటే రెండోనంబరు గడి. ఇలాగే అన్ని గళ్ళకు స్థిరమైన రాశిపేర్లు ఉన్నాయి. జాతక చక్రం ప్రకారం జాతకుల జన్మలగ్నం మరియు చంద్రరాశి స్థానాలు మాత్రం మారుతాయి. రాశి గృహ స్థానాలు మారవు.







ఈ చక్రం ఉభయ గోదావరి జిల్లాల వారు వాడుతారు. ఇది అపసవ్య చక్రం. దీనిలో కూడా వేరు వేరు పండితులు విడివిడి విధానాలుగా గ్రహాలను చక్రంలో చూపిస్తారు. కొంతమంది ఎక్కడ లగ్నం ఉంటుందో అక్కడి నుంచిలెక్క ప్రారంభిస్తారు.

మరికొందరు సహజరాశి స్థానాలు మార్చకుండా గ్రహాలను మాత్రం అపసవ్యంగా వేస్తారు. ఈ చక్రాలు సూచనప్రాయంగా మీకు అర్థం కావాలనే ఈ విశ్లేషణ చేసాను గాని నేను మాత్రం సవ్యచక్రం ప్రకారం ఈ పుస్తకం వ్రాయటం జరిగిందని మనవి చేసుకుంటున్నాను.

**- రచయిత**

# విషయసూచిక


1. ఉపోద్ఘాతం ............................ 9

2. ద్వాదశ స్థానభావాల వివరణ....... 13

3. రవి (సూర్యుడు) ...................... 17

4. చంద్రుడు ............................. 29

5. కుజుడు ............................... 39

6. బుధుడు ............................... 58

7. గురువు ................................ 66

8. శుక్రుడు ............................... 74

9. శని .................................... 81

10. రాహు – కేతువులు .................. 93

11. లగ్న స్థాన గ్రహస్థితి ................. 103

12. గోచారగ్రహఫలితాలు ................ 108

# మొదటి అధ్యాయం

## ఉపోద్ఘాతం

సాధారణ ప్రజలెవరైనా తమ అవసరం కొద్దీ తమకు తెలిసిన జ్యోతిష్యుని వద్దకు వెళ్ళి తమ సందేహాలకు జవాబులు అడిగినప్పుడు ఆ జ్యోతిష్యులు వాళ్ళకు తాను గొప్ప జ్యోతిష పండితుడని అనిపించుకోవాలని జాతకం తెచ్చిన వారితో కేంద్రస్థానంలో ఫలానా గ్రహాలున్నాయి లేక కోణస్థానాలు ఈ విధంగా ఉన్నాయనో లేక లగ్న పంచమాధిపతి కుటుంబ స్థానంలో శని క్షేత్రంలో ఉన్నాడనో లేక కళత్ర స్థాన కారకుడు వ్యయాధిపతితో కలిసి నీచంలో ఉన్నాడనో ఆ వచ్చిన వారికి ఏమీ అర్థం కాని పరిభాష వాడటం మరీ సర్వసామాన్యమై పోయింది. ఇందువల్ల ఒరిగేది ఏమీ లేదు గాని విన్నవారికి మాత్రం అమ్మో జ్యోతిష్యశాస్త్రం చాలా కష్టం అందరికి రాదు అనే భావంతో పాటు శాస్త్రం అంటే ఒక విధమైన భయం అందరికి ఏర్పడుతోంది. అందువల్ల ఈ శాస్త్ర విద్య నేర్చుకోడానికి ప్రజలు భయపడుతున్నారనేది సత్యం. కొందరు ఎవరికీ అర్థంకాని సంస్కృత శ్లోకాలు చదివి వినిపించి వారు చెప్పినదే నిజమని వేరొకరు చెప్పినది శాస్త్ర సమ్మతం కాదని విమర్శిస్తూ ఉంటారు. అందరు గమనించవలసినదేమంటే ఒక శాస్త్ర పండితుడు ఎప్పుడు మరొక శాస్త్రజ్ఞుడిని కించపరచి మాట్లాడడు సరికదా, సాటి శాస్త్రజ్ఞుడు చెప్పేది శ్రద్ధగా ఆలకించి దానిలోని లోతుపాతులు, సారాంశం గ్రహించి అది ఎంతవరకు సత్యం అనేది శాస్త్ర గ్రంథాలని పరిశీలించి తద్వారా తన యొక్క పరిజ్ఞానాన్ని పెంచుకుంటాడే తప్ప కోపోద్రేకాలకు లోనుకాడు. అహం పెంచుకోడు. గర్వం లేక అహం ప్రదర్శించడు. ఒక పెద్ద మనిషి నా దగ్గఱకు వచ్చి వధూవరుల జాతకాలు ఇచ్చి వారిద్దరికి వివాహం చేయవచ్చో చేయకూడదో చెప్పమని అడిగాడు. నేను వారి జాతకాలు పరిశీలించి జాతకాలు కుదరలేదు. ఎందుకంటే వారికి వివాహపొంతనలో దోషాలు ఎక్కువ ఉండటం వల్ల దుష్ఫలితాలు ఉంటాయని చెప్పాను. అప్పుడు ఆయన రెండవ జాతకం ఇచ్చి పరిశీలించ మన్నాడు. క్షుణ్ణంగా పరిశీలించిన మీదట రెండో జాతకం చాలా బాగుంది. ఏమీ దుష్ఫలితాలు లేవు. దాంపత్య జీవితం సుఖంగా సాగిపోతుందని చెప్పాను. ఆయన అది విని ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే నా కంటే ముందు వేరొక జ్యోతిష్యుని సంప్రదించగా విని అతడు మొదటి జాతకం చాలాబాగుంది రెండవది ఏమీ బాగాలేదు.

వీరిద్దరి వివాహం చేస్తే వారి సంసారం సాగదు. వెధవ జాతకం. ఈ అమ్మాయి నష్టజాతకురాలని ఎడం చేత్తో ఆ జాతకం విసిరివేశాడు అని చెప్పాడు. ఈ సారి నేను మరింత ఆశ్చర్యపోయాను ఎందుకంటే జ్యోతిషశాస్త్రం ఒక దైవశాస్త్రం అని మనకు తెలుసు. బ్రహ్మ రాసిన రాతలను గ్రహస్థితిని గుణించి చక్ర రూపంలో వేసి గ్రహాల కలయికలు వారి స్థితి, వీక్షణలు పరిశీలించి వారి మిత్ర శత్రుత్వాలు, కారకత్వాలు లెక్కవేసి అప్పుడు ఫలితాలు చెప్తారు. అంటే ఒకరి జీవితం వారి చక్రంలోనే లిఖించబడి ఉంటుంది. అలా దైవత్వంతో నిండిన గ్రహాల జాతక చక్రాన్ని దుర్భాషతో దూషిస్తూ ఎడంచేత్తో విసిరిపడేశాడంటే ఆ జ్యోతిష్యుని వాక్కు ఫలిస్తుందా? "గురుడు నీచంలో పడ్డాడు లేక శుక్రుడు నీచుడయ్యాడు" అంటూ ఏకవచన ప్రయోగంతో గ్రహనింద చేసే జ్యోతిష్యులు ఎంతమంది లేరు? అలా గ్రహనింద చేసే వారి వాక్కు ఎన్నటికి ఫలించదు అని ఖచ్చితంగా చెప్పగలను. ఏ గ్రహాన్నైనా బలహీనుడయ్యాడు కాక నిర్బలుడయ్యాడు లేక శక్తిహీనుడయ్యాడు అనాలి కాని "నీచుడు" అనే పదం వాడకూడదు. బలహీనత్వానికి, నీచత్వానికి తేడా పండితులు గమనించాలి. వారి శిష్యులకు కూడా చెప్పాలి. కీర్తికాంక్ష, ధనకాంక్ష లక్ష్యంగా పెట్టుకొని వధూవరుల పొంతన విషయంలో వధూవరుల జాతక చక్రాలను శ్రద్ధాభక్తులతో పరిశీలించకుండా మిడిమిడి జ్ఞానంతో తప్పుడు నిర్ణయాలు తీసుకొని వధూవరులకు వారి తల్లిదండ్రులకు ఎంత హాని చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించండి. గ్రహ మైత్రి బాగుంది. 26 మార్కులు వచ్చాయి. ఏ శంకా లేకుండా వివాహం చేయవచ్చు అనే జ్యోతిష్యులు వేలమందిని నేను ప్రతినిత్యం చూస్తూనే ఉన్నాను. ఈ నిర్ణయం చాలా తప్పు అని చెప్పినా కూడా వినే పరిస్థితులలో ప్రజలు లేరు. పంచాంగంలో మార్కులు, అనే అంశం అందరిని అజ్ఞానంలో పడేస్తోంది. అమాయక ప్రజలు, మార్కులే శాస్త్ర ప్రామాణికం అని నమ్ముతున్నారు. దాంపత్య జీవితాలలో సుఖశాంతులు మరియు శుభఫలితాలు కావాలంటే ఇద్దరి జాతకచక్రాలలో గ్రహస్థితి క్షుణ్ణంగా పరిశీలించి ఒక నిర్ణయానికి రావాలి గాని మార్కులు, పర్సెంటేజులతో వారిద్దరి మధ్య ఎంత సహకార ప్రేమాభిమానాలు ఉంటాయో ఎవరైనా కొలవగలరా? ఉదాహరణకు మీ జ్యోతిష్యుడినే అడగండి "ఆయనకు ఆయన భార్య మీద ఎంత పర్సెంటేజి ప్రేమ ఉందో లేక వారి మధ్య ఉన్న ప్రేమానుబంధానికి ఎన్ని మార్కులు వేసుకుంటాడో ? దానికి సరైన సమాధానం ఆయన ప్రేమ కొలవడానికి ఏమీ కొలబద్ద లేదని ఒప్పుకుంటే మరి ఎందుకు ఆ కొలబద్దే ప్రామాణికంగా తీసుకొని మరి ఇతరులను ఎందుకు తప్పు

దారి పట్టిస్తున్నారని మీరు తప్పక అడగవచ్చు. ఇంకొక విషయం ఏమంటే ఈ రోజుల్లో పూజారులూ, పురోహితులు కూడా జ్యోతిష్యులుగా చెలామణి అవుతున్నారు. వారు జ్యోతిషశాస్త్రం చదువుకున్నవారు కాదు. కృష్ణ యజుర్వేదం లేక ఆగమ శాస్త్రంలో ఒక కొద్దిపాటి అంశాలే నేర్చుకున్నారు. కాబట్టి వారిని నమ్మి వారు ఇచ్చిన సలహాల ప్రకారం వివాహాలు నిర్ణయం చేయకండి. చాలామంది "మా బావగారి అబ్బాయికి జ్యోతిష్యం వచ్చు. అతను చూసి చెప్తే మాకు అభ్యంతరం లేదు " అంటారు. లేక తోడికోడలు తమ్ముడు చూస్తాడనో లేక వేరే బంధువు చూస్తాడనో వారు చూస్తే చాలు అంటుంటారు. ఇది చాలా తప్పు. వీరికి వాళ్ల బంధువులు అనే ప్రేమ, అభిమానాలే తప్ప నిజంగా వారికి ఎంత శాస్త్ర పరిజ్ఞానం ఉందో తెలియదు. మిడిమిడి జ్ఞానంతో ఆ బంధువు ఇచ్చే ఉచిత సలహా వల్ల ఒక్కొక్కప్పుడు తీవ్రమైన దుష్ఫలితాలు మీకు కలుగవచ్చు. కాబట్టి అలాంటి పొరపాట్లు చేయక మంచి జ్యోతిష శాస్త్ర నిపుణుని దగ్గఱకే వెళ్లి మీకు కావలసిన సలహాలు తీసుకోండి.

ఇంకొక ముఖ్య విషయం ఏమంటే "సెకండ్ ఒపినియన్" అనే మాట ఇప్పుడు ప్రతివారికి అలవాటుగా మారిపోయింది. మొదటే మంచి జ్యోతిష్య పండితుని దగ్గఱ జాతకాలు చూపిన తర్వాత ఆ సలహాను మీరు పాటించాలి గాని ఇంకొక సలహా కూడా తీసుకుందాము అనేది కూడా చాలా తప్పు. ఎందుకంటే ఇంకొకరి సలహా కోసం కూడా వెడుతున్నారంటే మొదటి జ్యోతిష్యుని మీద మీకు నమ్మకం లేనట్లే. ఆయన దగ్గరకు వెళ్లకుండా మొదటిసారే రెండో జ్యోతిష్యునికి చూపించడం ధర్మం. ఎందుకంటే మొదటి జ్యోతిష్యుడు వద్దని, మరియొక జ్యోతిష్యుడు చేసుకోమని సలహా ఇస్తే మీరు అయోమయంలో పడి "ఏమిటోనండి ఒకరు చెప్పింది ఇంకొకరు చెప్పరు. ఏం శాస్త్రమో ఏమిటో " అంటూ శాస్త్రాన్ని ,శాస్త్రజ్ఞులను కూడా నిందించడం పరిపాటి అయిపోయింది. దీనివల్ల శాస్త్రం మీద ప్రజలకు నమ్మకం పోయింది. ఈ శాస్త్రం ఇవాల్టిది కాదు. వేల సంవత్సరాలనుంచి మన హిందూమతంలోఒకభాగంగా ఉంది.

ఉదాహరణకు మీకు అనారోగ్యం కలిగినప్పుడు ఒక వైద్యుడు దగ్గరకు వెళ్తే ఆయన వ్రాసి ఇచ్చిన మందులు సరియైనవో కావో అని రెండో డాక్టరు దగ్గఱకు వెళతారా? ఒక వేళ వెళ్లినా మొదటి వైద్యుడు వ్రాసి ఇచ్చిన మందులు, రెండోవైద్యుడు వ్రాసి ఇచ్చిన మందులకు పొంతన ఉంటుందా? అప్పుడు ఇద్దరు వైద్యులు రెండు రకాల మందులు వ్రాసి ఇచ్చినందుకు వైద్య జ్ఞానాన్ని, వైద్యులను నిందిస్తారా ?

ఒక్కసారి మీరే ఆలోచించండి. కాబట్టి అమాయకత్వంతోనో లేక మీ అనుమానంతోనో శాస్త్ర నింద చేయకూడదని తెలుసుకోండి. ఇది చాలా ముఖ్యం. కాబట్టి అందరూ సహృదయంతో అర్థం చేసుకుంటారనే భావనతో నేను ఇలా వ్రాయడం జరిగింది. మీలో ఏమాత్రమైనా స్పందన కలిగి నిజం గ్రహించి తప్పులు సరిదిద్దుకుంటే వ్రాసిన శ్రమకు ఫలితం ఉంటుందని భావిస్తున్నాను.

ఎవరైనా వచ్చి మీకు ఒక జ్యోతిష శాస్త్రవేత్త కవల పిల్లలు పుడుతారని చెప్పారనో లేక ఇంకొకరు మా అబ్బాయి ఇల్లరికం వెడతాడని చెప్పారని ఇది నిజమా? అని అడిగితే నిజంగా చాలా మందికి వారి జాతక చక్రం ఎలా పరిశీలించాలో తెలియదు. ఎందుకంటే జాతకచక్రాలలో "దత్తత స్థానం" లేక "కవలల స్థానం" అంటూ వాళ్లు నేర్చుకోలేదు. కాబట్టి వారు సరియైన సమాధానాలు చెప్పలేరు ఎందువల్లనంటే వారు "కుటుంబ స్థానం","లాభస్థానం","కళత్ర స్థానం", "వ్యయస్థానం" లేక "మాతృస్థానం" అనే నేర్చుకున్నారు. కాబట్టి ఏ రాశి ఏఏ భావాన్ని విపులంగా చెప్తుందో ఎవరికీ తెలియదు. అందువల్ల వచ్చిన వారికి జ్యోతిష్యులు వారు ఊహించి వారికి తోచిందేదో చెప్తారు. కాబట్టి సామాన్యంగా ఫలితాలు తప్పుతాయి. అందువల్ల మీ సౌలభ్యం కోసం ప్రతి రాశి ఏ ఫలితం ఇస్తుందో పుస్తకంలో వివరంగా చక్రంలోని పన్నెండు రాసుల వివరాలకు రెండవ అధ్యాయం చూడండి.ఇది మీకు చాలా ఉపయోగ కరంగా ఉండటమే కాక ఏ రాశినైనా సంఖ్యలలో చెప్పాలి గాని అంటే ద్వితీయ స్థానం, పంచమస్థానం, నవమ స్థానం అనాలి కాని "కుటుంబ స్థానం", "సంతాన స్థానం" లేక "వ్యయ లాభ స్థానాలు" అంటే క్రొత్తగా నేర్చుకొనే విద్యార్థులు కూడా అదే పరిభాష నేర్చుకోవడం వల్ల జాతక చక్రంలో ఏ రాశి ఏమేమి ఫలాలు ఇస్తుందో చెప్పలేకుండా ఉన్నారు కాబట్టి మీ బోధనా కార్యక్రమములో సంఖ్యా స్థానాలే చెప్పండి కాని వేరే విధంగా కాదు. ఎందుకంటే "కళత్రస్థానం" "ధన స్థానం" అని నేర్పిస్తే ఆ స్థానాల అర్థం అదే అనుకుంటారు గాని ఆ స్థానాలు ఇంకా ఏమేమి చేస్తాయో వారికి తెలియకుండా పోతుంది. ఇది సత్యం. అయిదు దశాబ్దాల ఎంతో అనుభవంతో వ్రాసిన ఈ విషయాన్ని గుర్తించి నా సలహాలోని నిజాన్ని అందరూ గ్రహించండి.

ఇప్పుడు జాతకచక్రంలో ద్వాదశాభావాలు గూర్చి 2వ అధ్యాయంలో విపులంగా చర్చించుకుందాం.

❋ ❋ ❋

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Jataka+Sudhasaram

* * *